المكتب التعاوني للدعوة والإرشاد
وتوعية الجاليات بالزلفي

# వృజూ విధానం

అనువాదించువారు

ముహమ్మద్ నసీరుద్దీన్ జామిఈ

సమర్పించువారు

దావా & గైడెన్స్ ఆఫీస్ జుల్ఫీ, సఊదీ అరేబియా

Tel :+966164234466 / Mobile :+966533458589

అనుమతి లేనిదే ఇందులో ఏ మార్పు చేయరాదు

ఈ గుర్తు ﷺ ఉన్న చోట సల్లల్లాహు అలైహి వసల్లం అని చదవండి

ప్రవక్త ﷺ ఎలా వుజూ చేశారో అలాగే వుజూ చేయడం తప్పనిసరి. ప్రవక్త ﷺ తెలిపారు:

مَنْ تَوَضَّأَ كَمَا أُمِرَ، وَصَلَّى كَمَا أُمِرَ غُفِرَ لَهُ مَا قَدَّمَ مِنْ عَمَلٍ

ఎవరు ఆదేశించబడిన రీతిలో వుజూ చేసి, ఆదేశించబడిన రీతిలో నమాజు చేస్తారో అతని పూర్వ (చిన్న) పాపాలు మన్నించబడతాయి. (నిసాయి 144, ఇబ్ను మాజ 1396).

మరో ఉల్లేఖనంలో ఉంది: مَنْ تَوَضَّأَ نَحْوَ وُضُوئِي هَذَا

ఎవరు నా ఈ పద్ధతిలో వుజూ చేస్తారో... (బుఖారి 159)


# ముఖ్య గమనిక

- వుజూ నియ్యత్ (సంకల్పం) నోటితో పలుక కుండా మనుసులోనే చేయాలి. ఒక పని చేయుటకు మనుసులో నిర్ణయించుకోవడమే 'నియ్యత్'.
- వుజూ చేయునప్పుడు సాధ్యమైనంత వరకు నీళ్ళు దూబారా (వృధా) ఖర్చు కాకుండా జాగ్రత్త పడాలి
- వుజూ చేయునప్పుడు ఒక అవయవం కడిగిన తర్వాత మరో అవయవం కడగడంలో ఆలస్యం చేయకూడదు
- వుజూ క్రమంగా చేయాలి. క్రమం తప్ప కూడదు.



# ప్రారంభంలో 'బిస్మిల్లాహ్' అనాలి


1. రెండు అరచేతులను
మణికట్ల వరకు
3 సార్లు కడగాలి





2. మూడు సార్లు నోట్లో నీళ్ళు తీసుకొని పుక్కిలించి, ముక్కులో నీళ్ళు ఎక్కించి శుభ్రం చేయాలి.






3. మూడు సార్లు ముఖం కడగాలి. అడ్డంలో కుడి చెవి నుండి ఎడమ చెవి వరకు. నిలువులో నొసటి మొదటి భాగం నుండి గడువ క్రింది వరకు.






★ దట్టమైన గడ్డం గలవారు ఖిలాల్ చెయాలి




4. రెండు చేతులు మూడేసి సార్లు కడగాలి. వ్రేలు మొదటి భాగము నుండి మోచేతుల వరకు. ముందు కుడి చెయ్యి, తరువాత ఎడమ చెయ్యి.










5. ఒక సారి తల 'మసహ్' చేయాలి. అంటే రెండు చేతులను తడి చేసి తల మొదటి భాగము నుండి వెనక మెడ వరకు తీసుకెళ్ళి మళ్ళీ వెనక నుండి మొదటి వరకు తలను స్పర్శిస్తూ తీసుకురావాలి.



6. ఒక సారి రెండు చెవుల 'మసహ్' చేయాలి. అంటే రెండు చూపుడు వ్రేళ్ళతో చెవి లోపలి భాగాన్ని, బొటన వ్రేళ్ళతో పై భాగాన్ని స్పర్శించాలి.



7. రెండు కాళ్ళ వ్రేళ్ళ నుండి చీలమండల వరకు మూడేసి సార్లు కడగాలి. ముందు కుడి కాలు తరువాత ఎడమ కాలు.

చివరిలో ఈ దుఆ చదవాలి

అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు

వుజూ తర్వాత పై చదివిన వారి కొరకు స్వర్గపు ఎనిమిది ద్వారాలు తెరువబడతాయి.
(ముస్లిం 234)

ఈ వుజూ విధానం సహీ బుఖారి (హదీసు నంబరు 159) & అబూ దావూద్ (హదీసు నంబరు 108) లో ఉన్నది.